కేసీఆర్ పోరాటంతోనే రాష్ట్ర సాధన

- నియోజకవర్గ వ్యాప్తంగా దీక్షా దివస్
- కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం
- పలుచోట్ల సేవా కార్యక్రమాలు
- బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించిన నేతలు
- శంషాబాద్ దీక్షా దివస్‌లో పాల్గొన్న ఎమ్మెల్యేలు సబితారెడ్డి, సుధీర్‌రెడ్డి

శంషాబాద్‌లో నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

బడంగ్‌పేట్, ఆర్కేపురం, నవంబర్ 29 : తన ప్రాణం ఫణంగా పెట్టి మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూది తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో.. అని గర్జించడం వల్లనే తెలంగాణ కల సాకారమైందని ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేశ్ అన్నారు. శుక్రవారం దిక్షా దివస్ సందర్భంగా ఎన్టీఆర్‌నగర్ చింతచెట్ల వద్ద బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగేశ్ మాట్లాడుతూ కేసీఆర్ వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉద్యమకారుల కన్వీనర్ న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మారోజు రామాచారి, ఎం.ఏ.సాజీద్, వెంకటేశ్‌గౌడ్, బండారి మల్లేశ్‌ముదిరాజ్, పెంబర్తి శ్రీనివాస్, జగన్మోహన్‌రెడ్డి, కంచర్ల శేఖర్, శ్రీరాములు, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

మీర్‌పేట్‌లో... మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నంది హిల్స్ చౌరస్తాలో మహిళా అధ్యక్షురాలు జమాల్పూర్ సునీతా బాలరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మీర్‌పేట్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేశ్‌రెడ్డి హాజరై బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం శంషాబాద్‌లోని రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దీక్షా దివస్ కార్యక్రమానికి ర్యాలీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు రజాక్, జగాల్‌రెడ్డి పాల్గొన్నారు.

మన్సూరాబాద్ డివిజన్ నుంచి..

మన్సూరాబాద్, నవంబర్ 29: బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన ప్రాణాన్ని ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాడని మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి తెలిపారు. రాజేంద్రనగర్‌లోని రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మన్సూరాబాద్ డివిజన్ నుంచి తరలివెళ్లారు. ఈ సందర్భంగా కొప్పుల విఠల్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన పది సంవత్సరాల పరిపాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రుద్ర యాదగిరి, సిద్దగౌని నర్సింహగౌడ్, పారంద నర్సింగ్‌రావు, నాంపల్లి బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల రక్తదానం..

సైదాబాద్, నబంబర్ 29 : ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను నేరవేర్చలేని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే గద్దె దిగిపోవాలని గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి అజం అలీ అన్నారు. శుక్రవారం దీక్షా దివస్‌ను పురస్కరించుకొని అజంపురా బీఆర్ఎస్ అధ్యక్షుడు హబీబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో తలసీమియా బాధితుల సహాయార్థం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ తన ప్రాణాలను ఫణంగా పెట్టి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. హామీలను ప్రభుత్వం అమలు చేసేదాక తాము ప్రజల తరుపున పోరాటం చేస్తూనే ఉంటామని, ప్రశ్నిస్తూనే ఉద్యమిస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధినే ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజు త్వరలోనే వస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ మలక్‌పేట నియోజకవర్గం ఇన్‌చార్జి తీగల అజిత్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతోనే తెలంగాణ ఉద్యమం మరింతగా ఉధృతంగా ముందుకు సాగిందని, ఉద్యమాన్ని చూసి భయపడ్డ కేంద్రం ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందన్నారు. తెలంగాణ కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కేసీఆర్ పోరాటం చేశారన్నారు. దీక్షాదివస్ సందర్భంగా తలసీమియా సహాయార్థం రక్తదానంతోపాటు, పేద ప్రజల కోసం కంటి వైద్య పరీక్షలు, సాధారణ పరీక్షలను వైద్యులు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలను, మందులను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అజంపురా డివిజన్ అధ్యక్షుడు హబీబ్ హుస్సేన్ హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొరుడు భూమేశ్వర్, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, మాజీ కార్పొరేటర్ సామ ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఫైబర్ టెల్ బీఎన్ రాజు, కావేటి ధర్మరాజు, అక్బర్‌బాగ్, సైదాబాద్ డివిజన్ల బీఆర్ఎస్ అధ్యక్షుడు జగన్ గుప్తా, పగిళ్ల శ్రీనివాస్ రెడ్డి, లాయక్ అలీ పాల్గొన్నారు.

యాకుత్‌పురా నియోజకవర్గం నుంచి..

పాతబస్తీ యాకుత్‌పురా నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి సామ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా బయలు దేరి వెళ్లారు. దీక్షా దివస్‌ను పురస్కరించుకొని నియోజకవర్గ పరిధిలోని పలు కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ సదన్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ స్వప్నాసుందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ఐఎస్ సదన్, కుర్మ గూడ, సంతోష్‌నగర్, డివిజన్ల అధ్యక్షులు మెట్టు భాస్కర్ రెడ్డి, దర్శనం నర్సింగ్‌రావు, చింతల శ్రీనివాస్, కార్తీక్, గాజుల శివ, సాబేర్ తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్..

దీక్షా దివస్ సందర్భంగా బసవతారకం దవాఖాన సర్కిల్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీకి సైదాబాద్ నుంచి బయలుదేరిన డివిజన్ నాయకుల ర్యాలీకి సైదాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. సైదాబాద్ నుంచి ర్యాలీ అజంపురాలోని అజం ఫంక్షన్ హాల్ వద్దకు చేరుకొని అక్కడి నుంచి బీఆర్ఎస్ శ్రేణులంతా బైక్ ర్యాలీ బసవ తారకం దవాఖాన సర్కిల్‌కు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అన్ని రంగాల్లో విఫలమైందని, ప్రజల నమ్మకాన్ని నిలువునా ముంచిన ప్రభుత్వమని ఆమె ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సైదాబాద్ డివిజన్ అధ్యక్షుడు పగిళ్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ ఠాకూర్, పరమేశ్ ముదిరాజ్, రాచకొండ రమేశ్, గడ్డం నందు, శంకర్, శ్రీకాంత్, బొజ్జ రమేశ్, మల్లేశ్, చంద్రశేఖర్, ప్రభాకర్, ఆశోక్, ఎల్లేశ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలను ఫణంగా పెట్టి..

మలక్‌పేట: తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన ప్రాణాలను ఫణంగా పెట్టి చేసిన ఆమరణ నిరాహార దీక్షతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని బీఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఆజం అలీ అన్నారు. దీక్షా దివస్‌ను పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ మలక్‌పేట నియోజకవర్గ ఇన్‌చార్జి తీగల అజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఆజంపురాలోని ఆజం ఫంక్షన్ హాల్‌నుంచి తెలంగాణ భవన్ వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమ నాయకుడు కేసీఆర్ తన ఆమరణ నిరాహార దీక్షతో ఢిల్లీ మెడలు వంచిన రోజు అని పేర్కొన్నారు. ఎంతో కష్టపడి రాష్ట్రాన్ని తెచ్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వెంట ఉండి మళ్లీ బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తెచ్చి తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని, అందుకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుని చ్చారు. దీక్షా దివస్ సందర్భంగా ఆజంపురా నుంచి తెలంగాణ భవన్ వరకు మలక్‌పేట నియోజకవర్గం నుంచి భారీ ర్యాలీతో వెళ్తున్నామని, మధ్యలో బసవ తారకం క్యాన్సర్ ఆసుపత్రివద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి తెలంగాణ భవన్ వెళ్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మలక్‌పేట నియోజకవర్గ ఇన్‌చార్జి తీగల అజిత్‌రెడ్డి, గ్రేటర్ అడ్‌హక్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు బాబు సుదర్శన్, నాయకులు సామ ప్రభాకర్‌రెడ్డి, కామేశ్, శ్రీనివాస్‌రెడ్డి, రాజు పటేల్, శ్రీధ ర్‌రెడ్డి, పగిళ్ల నర్సింగ్, రాము యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి ఆజం అలీ తనయుడు మహ్మద్ పుర్ఖాన్, తేల్ల మహేశ్‌కుమార్, లాయక్ అలీ, యాదగిరి, సల్మాన్ మహ్మద్ ఖాన్, నూలి శ్రీధర్‌రావు, భువనేశ్వరి, అనితా నాయక్, టిన్నుసింగ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.


రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి,తదితరులు

సైదాబాద్‌లో బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి

ఎన్టీఆర్‌నగర్‌లో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న పెండ్యాల నగేశ్, నాయకులు

మీర్‌పేట్ నంది హిల్స్ చౌరస్తాలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న అర్కల కామేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

జెండాను ఆవిష్కరించిన నాయకులు

కందుకూరు, నవంబర్ 29 : దీక్షా దివస్ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలో హైదరాబాదు శ్రీశైలం రహదారిలో మండలాధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, ఇందిరమ్మ దేవేందర్,పొట్టి ఆనంద్, ఆనే గౌని దామోదర్‌గౌడ్, మాజీ డైరెక్టర్లు సామ ప్రకాశ్‌రెడ్డి, దేవీలాల్ నాయక్, బొక్క దీక్షిత్ రెడ్డి, కాకి రాములు, గుయ్యని సామయ్య, సంజీవరెడ్డి, బర్కం వెంకటేశ్, ఢిల్లి గణేశ్, హన్మంత్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం శంషాబాద్‌లో నిర్వహించిన దీక్షా దివస్ సభలో పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నగర ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఆజం అలీ

కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ భవన్‌కు వెళ్తున్న బీఆర్ఎస్ నగర ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఆజం అలీ, మలక్‌పేట ఇన్‌చార్జి తీగల అజిత్‌రెడ్డి

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ కార్యదర్శి అజం అలీ

మోహన్‌నగర్ చౌరస్తాలో మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు


తెలంగాణ భవన్‌కు తరలివెళ్లిన యాకుత్‌పురా నియోజకవర్గం ఇన్‌చార్జి సామ సుందర్ రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ నాయకులు

కుష్ఠు వ్యాధి నిర్మూలనపై శిక్షణ కార్యక్రమం

మాట్లాడుతున్న జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా.వెంకటేశ్వర్‌రావు

ఆర్కేపురం, నవంబర్ 29 : కుష్ఠు వ్యాధి నిర్మూలనలో భాగంగా కుష్ఠు వ్యాధి గుర్తింపు ఉద్యమం, ఎల్సీడీసీ కార్యక్రమంపై జిల్లా స్థాయి అధికారులు, వైద్యాధికారులు, సిబ్బందికి శుక్రవారం శిక్షణ కార్యక్రమాన్ని సరూర్‌నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ డిసెంబర్ నెల 2వ తేదీ నుంచి 15 వరకు సర్వే జరుగుతుందన్నారు. ఆశ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి పరీక్షలు చేస్తారని, అనుమానం వచ్చినవారిని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపిస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డా.పాపారావు మాట్లాడుతూ వ్యాధి వ్యాప్తి చెందే విధానం, లక్షణాలు, చికిత్స గురించి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.

ఎంఈడీ, ఎంపీఈడీ సీట్ల చివరి దశ భర్తీకి షెడ్యూల్

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 29: రాష్ట్రవ్యాప్తంగా ఎంఈడీ, ఎంపీఈడీ సీట్ల చివరి దశ భర్తీకి షెడ్యూల్ విడుదల చేసినట్లు టీజీ సీపీజీఈటీ-2024 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ.పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు అభ్యర్థులు వచ్చే నెల 2వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. వచ్చే నెల 3వ తేదీన వెరిఫికేషన్ వివరాలను వెల్లడిస్తామన్నారు. 3, 4 తేదీల్లో వెబ్‌ఆప్షన్లను ఎంపిక చేసుకోవాలని, 4వ తేదీన ఎడిట్ చేసుకోవచ్చన్నారు. ప్రాథమిక సీట్ల కేటాయింపు జాబితాను 5వ తేదీన విడుదల చేస్తామని, అభ్యర్థులు తమకు కేటాయించిన కళాశాలలో 9వ తేదీలోగా రిపోర్టు చేయాల్సి ఉంటుందని వివరించారు. ఇతర వివరాలకు అభ్యర్థులు తమ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

వీరయ్య బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

ఆందోళన చేస్తున్న వీహెచ్‌పీఎస్ నాయకులు

మలక్‌పేట, నవంబర్ 29: ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మందకృష్ణ మాదిగకు రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య బేషరతుగా క్షమాపణలు చెప్పాలని, లేదంటే డిసెంబర్ 3న జరిగే దివ్యాంగుల దినోత్సవాన్ని అడ్డుకుంటామని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి(వీహెచ్‌పీఎస్) జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ హెచ్చరించారు. కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో మలక్‌పేట లోని వికలాంగుల కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ బీజేపీకి అమ్ముడు పోయాడని అనుచిత వ్యాఖ్యలు చేసిన వీరయ్య వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్పొరేషన్ జీఎం ప్రభంజన్‌రావుకు వినతి పత్రాన్ని సమర్పించి ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జాతీయ మహిళ అధ్యక్షురాలు సామినేని భవానీ చౌదరి, రాష్ట్ర అధ్యక్షురాలు పంతంగి మంగమ్మ, వీహెచ్‌పీఎస్ కోర్ కమిటీ చైర్మన్ గోపాల్‌రావు, జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్లు అందె రాంబాబు, పెద్దపల్లి సత్యనారాయణ, రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నా మాటలు తప్పుగా అర్థం చేసుకున్నారు: వీరయ్య

దివ్యాంగుల అలయ్-బలయ్ కార్యక్రమంలో దివ్యాంగులకు కేంద్రం ఇస్తున్న రూ.300ల పింఛన్‌ను రూ.3 వేలకు పెంచుతామని వాగ్దానం చేసిన బీజేపీ అధిష్ఠానంతో మందకృష్ణ మాదిగ మాట్లాడి పెంచేలా కృషి చేయాలని తాను అన్న మాటకు నాలుక కోసేస్తామని వీహెచ్‌పీఎస్ నాయకులు మాట్లాడటం సబబు కాదని చైర్మన్ వీరయ్య అన్నారు. తాను మాట్లాడిన మాటలను తప్పుగా వీహెచ్‌పీఎస్ నాయకులు తప్పుగా అర్థం చేసుకున్నారని అన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

ఎంఈవో నరసింహకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

కందుకూరు, నవంబర్ 29 : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మండల విద్యాధికారి నరసింహ తెలిపారు. శుక్రవారం మండల మానవ వనరుల కార్యాలయంలో మండల టీఎస్ యూటీఎఫ్ అధ్యక్షుడు రవి ఆధ్వర్యంలో ఆయనకు వినతి పత్రం అందజేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సెలవులు ఇవ్వడానికి అనుమతి ప్రొసిడింగ్ , అదే విధంగా గత సంవత్సరానికి సంబంధించి ఉపాధ్యాయుల పిల్లల విద్యకు సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రొసిడింగ్ ఇవ్వాలని కోరడంతో ఈ విషయంలో ఉపాధ్యాయులకు న్యాయం చేస్తానని విద్యాధికారి వారికి తెలిపారు. నాయకులు నజీర్, లక్ష్మణ్ నాయక్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం కవిత

కందుకూరు, నవంబర్ 29 : మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఏపీఎం కవిత సూచించారు. మహిళా శక్తి కార్యక్రమాల్లో భాగంగా మండల పరిధిలోని నేదునూరు గ్రామ మానస పొదుపు సంఘం వార్షిక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలు ప్రభుత్వ ప్రోత్సాహాన్ని అందుకొని ఎదగాలని సూచించారు. ఇప్పటి వరకు సంఘం బ్యాంకు నుంచి 8 పర్యాయాలు రుణాలను పొందినట్లు తెలిపారు. మహిళలు స్వశక్తితో ఎదగడానికి కృషి చేయాలని కోరారు. చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని అప్పులు ఇచ్చే స్థాయికి ఎదిగారని పేర్కొన్నారు. మహిళలు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని బ్యాంకు మేనేజరు రాధాక్రిష్ణ తెలిపారు. కార్యక్రమంలో సీసీలు గణేశ్, మాధవి, హైమావతి, వీఓఏ మమత, సంఘాల లీడర్లు రాణి, వెంకటమ్మ, మహిళా సంఘాల సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 29: ఓయూ పరిధిలోని వివిధ డిగ్రీ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకామ్, బీకామ్ హానర్స్, బీఎస్సీ, బీఎస్సీ హానర్స్, బీబీఏ, బీఎస్‌డబ్ల్యూ కోర్సుల మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 11నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తేదీల వివరాలను వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.